# ఇంటిదీపం

అన్నవరం దేవేందర్

# వరుస


| | | |
|---|---|---|
| 1. | గరళ పోలవరం | 1 |
| 2. | ముఖం | 4 |
| 3. | చేదుకున్నంత ఆనందం | 7 |
| 4. | కొత్త ప్రశ్నలు | 10 |
| 5. | చెరువు | 12 |
| 6. | ఇల్లు – వాకిలి | 16 |
| 7. | దుక్కం ఎక్కిల్లు | 19 |
| 8. | తంగెడు పూలు | 22 |
| 9. | మా ఊరి బస్సు | 25 |
| 10. | ఉత్తరాల పుల్ల | 29 |
| 11. | పర్యావరణ చక్రం | 32 |
| 12. | పాత కత | 36 |
| 13. | చైతన్యం | 39 |

| | | |
|---|---|---|
| 14. | బతుకు | 42 |
| 15. | అరచేతిలో అంటువ్యాధి | 45 |
| 16. | తెలగాణుడు | 48 |
| 17. | గమ్మతి | 51 |
| 18. | మిసైల్ | 53 |
| 19. | అంతర్నేత్రులు | 55 |
| 20. | కొత్త రూపం | 58 |
| 21. | శాకం | 62 |
| 22. | ఇంటి దీపం | 65 |
| 23. | పరామర్శ | 71 |
| 24. | లోకం కోసం | 73 |
| 25. | భరోసా | 76 |
| 26. | గెలాక్సీ | 80 |
| 27. | ఉయ్యాల జంపాల | 82 |
| 28. | పరీక్ష నాళిక | 84 |
| 29. | అరుగు | 87 |
| 30. | స్వచ్ఛత | 90 |
| 31. | మనుమరాలు | 92 |
| 32. | సొగసు | 95 |
| 33. | భూమి పుండు | 99 |
| 34. | సోపతి | 101 |
| 35. | చెట్ల మహిమ | 103 |
| 36. | బొగత జలపాతం | 106 |
| 37. | చెరువు నవ్వు | 109 |
| 38. | ప్రాకృతిక కవి | 114 |
| 39. | హుస్నా 'బాధ'... | 117 |
| 40. | సాయెత | 119 |

# గరళ పోలవరం

రాముని కోసం అయోధ్యలనే
గుడి కట్టాలెనని అలనాటి గడబిడ !
దాని పేరిటనే...
బలము పెరిగె, బలగమూ పెరిగె
ఇప్పటికైతే... రాజ్యాభిషేకం జరిగింది
రాముని కి కాదు, మోదీకి !

ఆ రామునికే కదా మనం భద్రాద్రిల
యాటొక్కదినం లగ్గం చేస్తున్నం
ఇప్పుడేమో...
భద్రాచలం సుట్టుముట్టు ఇన్నూట యాభై
అడవి పల్లెలు ముంచుతుండ్రు...
రాముని గుడి కిందికే నీల్లు తెస్తుండ్రు !

శబరి నదైతే గోదావరిల కలుస్తది
ఆ నదీ పేరుకు లేకుంట మునుగుద్ది
రేగుపండ్లు తినిపిచ్చిన శబరి
ఇగ ఎటుపోతదో...!
ఇప్పుడు శబరి సంతతి మీదనే
కరెన్సీ బాణాలు ఎక్కు పెట్టిండ్రు...

అడవి బిడ్డల సంగతి నీకేం తెల్సు..
వీల్లను ముంచుడు వాల్లను పెంచుడు తెల్సు
కాకులను కొట్టి గద్దలకు ఎయ్యడమూ తెల్సు !

# కొత్త ప్రశ్నలు

నిత్తె ప్రశ్నల కొడవలై
తళుక్కున మెరవాల్సినోడు
జల్దిన బొడ్లె కత్తి లెక్కనే
శిక్కిపోయిండు

రణ నినాదమై పటపట
పండ్లు కొరికినవాడు, కొరకాల్సినోడు
మాయిల్లమే నంగి నంగి వంగి
మందల కలుస్తుండు

ఎదురు తిరుగుడు ఇకమతులు
ఇరుగ మరుగ తెల్సుకున్నోడు
ఎదురుంగ ఉర్కుర్కి
సంకనెక్కి కూకుంటందు

హక్కుల రెక్కల శిక్కులు వాక్కులు
పక్కా ఎర్కున్నోడు
అమాంతం హత్తుక పోయేటందుకు
పురాగ తండ్లాడుతందు

తైలం అందరు కల్సేపొయ్యవచ్చు
వత్తి సుత కల్సే ఎలిగియ్యవచ్చు
అయితే అండ్ల మండేది మాత్రం మంట
మన ఇంటి దీపం కదా అని
ముద్దిచ్చుకుంటానంటే
మూతి మీసం కమిరిపోవచ్చునేమో...

ఆంధ్రభూమి 'సాహితి' 23.10.2014
24.11.2014

# దుక్కం ఎక్కిల్లు

లోకాన లోకువ కావడము
పచ్చి పులుసు కన్నా పలుచనవడమూ
సుతారమూ ఇష్టముండని జీవితం ఆయనది

గుండెను రాయిగా మార్చాలనుకున్నా
మనసుకు స్పందన లేకుండా ఉంచాలనుకున్నా
అసలే మనసుకెక్కని తత్వం

పాతాళ లోకం దాకా బోరువేసి
నీళ్లు ఎల్లకపోతే జలజలా కన్నీళ్ళు

హైబ్రీడ్ పత్తిత్తులు అలికి
మొలక మొగ్గలోనే కుంగిపోతే విలవిలా పాణం

ఆరేడు గంటలైన నిలబడని కరెంటు
పొలం దూపతీరక ఎండిపోయిన నాలిక

వానదేవుని కోసం మొగులు మొకం చూసి చూసి
కండ్ల చెరువుల నుంచి అలుగుల పారకం

భూమిలోపల నీళ్లులేవు ఆకాశం నుంచీ రావు
కరెంట్ కోతల కాలం ఎద్దడి జీవునం
అయినా ఆశ... ఎవుసం మీద సావని ఆశ
తెల్లారి లేస్తే ఎవుసమే వ్యామోహం

వ్యవసాయ దారునికి వ్యవసాయం
లాభనష్టాల వ్యవహారం కాదు
ఆకలికి అన్నం పెట్టే ధర్మత
వ్యవహారం మాత్రం ఆదాయ వ్యయాల గుణకారం

# పర్యావరణ చక్రం

చానాళ్ళ తర్వాత
మా పల్లెలు పులకరించబోతన్నయి
ఇగ చెర్లు కళకళలాడుతయి
చెరువు మొకం ఒక జల దృశ్యం
పల్లెలు నిండుగ నీళ్ళాటకుంటయి

ఇన్నొద్దులైతే
చెరువు ఎండి నెర్రెలిడిసిన ర్యాగడి
అయిటి పూనినంక
చెరువు జలనాట్య కన్య

బెస్తోల్ల రాజయ్య మామ మొకం
ఎన్నీలోలె ఎలుగుతంది

కాపుదనపోల్లు శెల్కలు సాపు చేసి
మడికట్లు పొతం చేస్తంద్రు
కమ్మరి శ్రీహరన్న కొలిమి, ధాకిలి
ఇసిరెలు సరి చేసికుంటండు

వడ్ల బ్రహ్మయ్య నాయిన నాగండ్లు అమిరియ్య
పెద్ద బాడిశ నూరుకుంటండు
మన్నెపోల్ల ఎల్లవ్వ నాట్లేయంగ పాడేతందుకు
కొత్తపాట ఎత్తుకుంటంది

నీరటి ఎంకటి తట్టపార అందుకొని
కాలువలు చెక్క ఉరుకుతండు
వానలొస్తయని నమ్మికతోనే
గొల్లకుర్మలు కట్ట మైసమ్మ కోసం
యాట పిల్లల పెంచుతంద్రు

# ఇంటి దీపం

పచ్చ పచ్చని జీవితాన్ని పంచిన
పందిరి గుంజ కూలిపోయింది

పీసు పెట్టిన మక్కజొన్న చేను
తలపువ్వు రాలిపోయింది

విస్తరించిన ఊడల మర్రి బలగాన్ని
చెట్టునీడకు నిలిపి ఎల్లిపోయినవా! నాన్న
అందరి నయనాలు దుక్కనదులైనై నాన

నీవు నాటిన అక్షరాలు మహావృక్షాలై
జీవిత సాఫల్య ఫలాలను పండిస్తున్నాయి

శ్రమిస్తే పూజచేసినట్టేనని సూత్రీకరించి
నిత్యం ఏదోపనిలోనే సంచరించేవాడివి

నాన్నా! నీవు బహుముఖీయవర్చస్సువి
బంధు మిత్రుల ఆత్మాభిమానుడవు

ముప్పైఏళ్ళు చుట్టు పదూర్ల పెట్టుగ
నిక్కచ్చి బడిపంతులువని పేరొందినవు

నీ శిష్యులకు ఎప్పుడు కనిపించినా గౌరవ సింహానివే
బడివరండాలో అటూ ఇటూ నడుస్తుంటేనే
లొల్లి మాయమై నిశబ్దం ఆవరిస్తది
నిన్న చెప్పింది ఇయ్యాల అప్పచెప్పకపోతే
ఎన్ని వీపుల మీద విమానాలు మోగినయో

మా నల్గురికీ తండ్రివే కాదు
ఆదర్శంగా విద్య నేర్పిన ఉపాధ్యాయుడవు

# భరోసా

ఎవుసం ఎటమటమైతేంది
ఎట్లనన్న బతుకరాదా
సచ్చుడు ముచ్చట ఎందుకు సాయిలు నాయినా!

కలీగం మీద మనుసులందరు
ఎవుసమే చేస్తండ్రా
ఎన్నో తీర్లుగ బతుకుతుండ్రు

వో ఫసల్ లుక్సనా అయితది
మల్లో పంటకన్నా పచ్చగుండదా

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Inti+Deepam](http://kinige.com/book/Inti+Deepam)**

* * *